న్యాయవాద వృత్తి పవిత్రమైంది : సివిల్ జడ్జి శ్యామ్

న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్

హుజూర్‌నగర్, జూలై 22 : న్యాయవాద వృత్తి పవిత్రమైందని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ అన్నారు. కోర్టులో బార్ అసోసియేషన్‌లో సోమవారం నూతన అడ్వకేట్ అజ్మీరా చందు పరిచయ కార్యక్రమంలో న్యాయవాదులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జీ మారుతి ప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు.

సూర్యాపేట : పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలి : పీడీఎస్‌యూ

బొడ్రాయిబజార్, జూలై 22 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే బడ్జెట్‌లో విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం ఆ శాఖపై వారికున్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందన్నారు. పీడీఎస్‌యూ నాయకులు సంధ్య, వర్షిణి, శైలజ, మమత, శర్వాణి, మధు, వినయ్, నవీన్, పవన్, మహేష్, సాయి తదితరులున్నారు.

తిరుమలగిరి(నాగారం) : అసెంబ్లీ సమావేశాల్లో 30శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు పేరాల గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సరిపడా సిబ్బంది లేని విద్యాసంస్థల్లో భర్తీ చేయాలని కోరారు.

హుజూర్‌నగర్ : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మాలోత్ చందర్‌రావు అన్నారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. నాయకులు భాను ప్రకాశ్, నరేందర్, అనిల్ మోహన్ , చరణ్ పాల్గొన్నారు.

రైస్ మిల్లులో ఆర్డీఓ తనిఖీ

సోమేశ్వర మిల్లులో ధాన్యం నిల్వలను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, సీఐ చరమందరాజు

నేరేడుచర్ల, జూలై 22 : మండలంలోని ముకుందాపురం గ్రామం వద్ద ఉన్న సోమేశ్వర రైస్ మిల్లు, మండల కేంద్రంలోని తిరుమల రైస్ మిల్లులపై సోమవారం ఆర్డీఓ శ్రీనివాసులు రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ రెండు రైసు మిల్లుల్లో ప్రభుత్వం కేటాయించిన సీఎంఆర్ ధాన్యం కంటే నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. తనిఖీల్లో హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు, నేరేడుచర్ల తాసీల్దార్ సైదులు, డీటీ కమలాకర్, నరేందర్, సివిల్ సప్లయ్ డీటీ రాజశేఖర్, ఆర్ఐ నర్సయ్య ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, కోమటిపల్లి గ్రామ కాపురస్తులుగ శ్రీమతి కోమ్మనబోయిన మమత @ పూజారి మమత, భర్త: లింగన్న, నివాసం: గ్రామము: కోమటిపల్లి, మండలం కేసముద్రం, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ ఫిక్సెడ్ నెం. 9738/2013, తేదీ: 26-03-2013, సూర్యాపేట సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తంచి సదరు ఋణ సదుపాయ విషయమై పైకంపనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: నల్గొండ (పాతది), సూర్యాపేట (కొత్తది) జిల్లా, తిరుమలగిరి మండలం, మాలిపురం గ్రామ పంచాయితి పరిధిలోని సర్వే నెం. 245/అ లో ప్లాటు నెం. B. Block-23 దాని విస్తీర్ణం: 166.6 చ.గ.లు సమము 139.29 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: ప్లాటు నెం. బి-బ్లాక-24, పడమర: ప్లాటు నెం. బి-బ్లాక-22, ఉత్తరం: 15 అడుగుల రోడ్డు దక్షిణం: ప్లాటు నెం. బి-బ్లాక-36, తేది: 22-07-2024,

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **ఏర్పల మమత,** (D/o : ఏర్పల ఇస్సాక్), W/o : **రెంటాల సురేందర్,** వయస్సు : 32 సం॥లు, వృత్తి : ప్రయివేట్ ఉద్యోగం, నివాసం : ఇ.నెం. 19-323/2, గోవిందపురం, హుజూర్‌నగరం, సూర్యాపేట జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : నల్గొండ జిల్లా రిజిష్టారు గారి అజ్మాయిషీలోనై, సూర్యాపేట రెవెన్యూ జిల్లాలో యున్న శ్రీ హుజూర్‌నగర్ సబ్ రిజిష్టారు గారి కార్యాలయాధికార పరిధిలో చేరియున్న హుజూర్‌నగర్ మండలం మరియు మండల పరిషత్, హుజూర్‌నగరం మున్సిపాలిటీ మరియు రెవిన్యూ హద్దులలో గల స్థిరాస్తి ఖాళీ స్థలం భూమి సర్వే నెం. 702/ఆ4/3/1/ 1/ 1/